# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 22 | పేజీలు: 4 | వెల: 4/- | శనివారం ● 10, ఆగస్టు 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## హైకోర్టు ఏజీపీగా గద్వాల వాసి మలిచేటి ఆనంద్ రెడ్డి



**గద్వాల ,ఆగస్టు9(నమస్తే ఉదయం):** తెలంగాణ హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా జోగులాంబ గద్వాల జిల్లా వాసి మలిచేటి ఆనంద్ రెడ్డిని నియమిస్తు గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ధరూర్ మండలం కాపులకుంట గ్రామానికి చెందిన మలిచేటి ఆనంద్ రెడ్డి ఈ మేరకు శుక్రవారం ఆయన హైకోర్టులో బాధ్యతలు స్వీకరించారు ఇంటర్మీడియట్ వరకు గద్వాల్‌లో, ఎల్ఎల్‌బీ రాయలసీమ యూనివర్శిటిలో,

మిగతా.. 2లో



## వక్ఫ్ బోర్డు బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీలో ఎంపీ డీకే అరుణ

**హర్షం వ్యక్తం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 9(నమస్తే ఉదయం):**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో భారతీయత జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ కి చోటు దక్కడం పట్ల బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై అవగాహన, అనుభవం ఉన్న ఎంపీ అరుణ కు కమిటీలో చోటు దక్కటం ఎంతో ఎన్డీఏ ప్రభుత్వం సఫలీకృతంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

- వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన
- రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ
- ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**ఖమ్మం,ఆగస్ట్9(నమస్తే ఉదయం):**
రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ

మిగతా.. 2లో



# తెలంగాణ ఫ్యూచర్ స్టేట్

- తెలంగాణకు ట్యాగ్‌లైన్ ఖరారు చేసిన ముఖ్యమంత్రి రేవంత్
- హైదరాబాద్ పునర్నిర్మాణ ప్రాజెక్టులకు పర్యాయపదమిది
- రండి.. అంతా కలిసి సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం
- అమెరికాలో ఏఐ రౌండ్ టేబుల్ సదస్సులో ముఖ్యమంత్రి పిలుపు
- మీరు పెట్టే ప్రతి రూపాయికి మంచి ప్రతిఫలం ఉంటుందని భరోసా
- అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో సమావేశం
- హైదరాబాద్‌లో అమ్జెన్ రిసెర్చి సెంటర్.. 3000 మందికి కొలువులు
- గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామన్న ఆరమ్ ఈక్విటీ పార్టనర్స్
- పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల స్థాయికి: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఆగస్ట్9(నమస్తే ఉదయం):**
తెలంగాణకు 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్‌లైన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖరారు చేశారు. ఈ ఫ్యూచర్ స్టేట్ ప్రాజెక్టుల్లో భాగస్వామి అయ్యేందుకు ప్రముఖ టెక్ దిగ్గజం అడోబ్ సంస్థ సానుకూలత వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లో రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు ప్రముఖ బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో ప్రారంభమయ్యే ఈ రిసెర్చి సెంటర్లో 3000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అలాగే.. కృత్రిమమేధ ఆధారంగా పనిచేసే తదుపరి తరం గ్రీన్ డేటా సెంటర్‌ను త్వరలో హైదరాబాద్‌లో నిర్మించనున్నట్టు ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది.

తెలంగాణకు పెట్టుబడులు సమకూర్చేందుకు అమెరికాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వివిధ కంపెనీల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. డాలస్, క్యాలిఫోర్నియా తదితర పట్టణాల్లో పర్యటించి రాబోయే దశాబ్ద కాలంలో ఫ్యూచర్ స్టేట్‌గా నిలవనున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. క్యాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. బిజినెస్' రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో టెక్ యూనీకార్న్ సీఈవోలను ఉద్దేశించి మాట్లాడారు. "అమెరికాలో నేను గమనించింది ఏమిటంటే.. ప్రతి రాష్ట్రానికీఒక ప్రత్యేక లక్ష్యం ఉంది. దాన్ని సూచించే ఒక నినాదం (ట్యాగ్‌లైన్) ఉంది. న్యూయార్క్ స్టేట్‌కి 'అవుటాఫ్ మెనీ.. వన్'.. టెక్సస‌కు 'లోన్ స్టార్ స్టేట్'.. కాలిఫోర్నియాకు 'యురేకా' అనే నినాదాలున్నాయి. ఇవి నన్ను బాగా ఆకర్షించాయి.



మన దేశంలో రాష్ట్రాలకు ఇటువంటి ప్రత్యేక నినాదాల్లేవు. తెలంగాణకు కూడా ఇలాంటి ట్యాగ్‌లైన్ ఒకటి పెట్టుకోవాలని అనిపించింది. మా లక్ష్యానికి అనుగుణంగా ఇక నుంచి తెలంగాణకు అటువంటి లక్ష్య నినాదం పెట్టుకుందాం. ఇకపై రాష్ట్రాన్ని 'తెలంగాణ.. ఫ్యూచర్ స్టేట్' అని పిలుద్దాం" అని పిలుపునిచ్చారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులతో రాష్ట్రానికి ఈ నినాదం పర్యాయపదంగా నిలుస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి లక్ష్యాలు తమ ముందు ఉన్నాయన్నారు. అందుకే యూనీకార్న్ ప్రతినిధులంతా తెలంగాణకు రావాలని ఆహ్వానం పలికారు. "మా రాష్ట్రానికి రండి. మీ భవిష్యత్తును ఆవిష్కరించుకోండి. అందరం కలిసి సరికొత్త భవిష్యత్తును తీర్చిదిద్దుకుందాం" అని పిలుపునిచ్చారు. అలాగే, తన పర్యటనలో భాగంగా అడోబ్ సీఈవో శంతను

మిగతా.. 2లో

## బ్యాంక్ ఖాతాకు నలుగురు నామినీలు

- ఖాతాదారులకు మరింత వెసులుబాటు
- బ్యాంకింగ్ నిబంధనల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ,ఆగస్ట్9(నమస్తే ఉదయం):**
ప్రస్తుతం ఒక వ్యక్తి తన బ్యాంక్ ఖాతాకు ఒక నామినీని మాత్రమే ఎంచుకునే వీలుంది. త్వరలో ఖాతాదారు తన అకౌంట్‌కు గరిష్ఠంగా నలుగురిని నామినీలుగా ఎంచుకునే వెసులుబాటు లభించనుంది. ఇందుకు వీలు కల్పించే 'బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, 2024'ను కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు బ్యాంక్ అకౌంట్లు, లాకర్ల ఖాతాకు ఏకకాలంలో, వరుసగా నలుగురి పేర్లను నామినీలుగా చేర్చే సదుపాయం కల్పిస్తుంది. దురదృష్టవశాత్తూ బ్యాం క్ ఖాతాదారు మరణిస్తే, తన అకౌంట్‌లోని సొమ్ము లేదా లాకర్‌లోని వస్తువులు నామినీకి చెందుతా యి. అయితే, నామినీ వాటిని బ్యాంక్ నుంచి క్లెయి మ్ చేసుకోవాల్సి ఉంటుంది. గత వారమే కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన బ్యాంకింగ్ నిబంధనల సవరణ బిల్లులో ప్రతిపాదించిన మరిన్ని అంశాలు..

క్లెయిమ్ చేయని డివిడెండ్లు, షేర్లు, బాండ్లను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్



(ఐఈపీఎఫ)కు బదిలీ చేసే అధికారం కల్పించడంతో పాటు వ్యక్తులు ఆ ఫండ్ నుంచి తమ సొమ్మును తిరిగి క్లెయిమ్ చేసుకునేందుకు అనుమతించాలని బిల్లు ప్రతిపాదించింది.

డైరెక్టర్‌షిపకు సబ్‌స్టాన్షియల్ ఇంట్రెస్ట్ పరిమితిని ఆరు దశాబ్దాల క్రితం నిర్దేశించిన రూ.5 లక్షల స్థాయి నుంచి రూ.2 కోట్లకు పెంచాలని బిల్లు ప్రతిపాదించింది.

బ్యాంక్‌లు తమ ఆడిటర్లకు చెల్లించే పారితోషికంపై మరింత స్వేచ్ఛ కల్పించాలని బిల్లు ప్రతిపాదించింది. అలాగే, నియంత్రణ నియమాళికి లోబడి బ్యాంక్‌ల రిపోర్టింగ్ తేదీలను ప్రస్తుతం పాటిస్తున్న రెండు, నాలుగో

మిగతా.. 2లో

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం

- ఆదివాసీలది ప్రాచీన సంస్కృతి
- దీని పరిరక్షణకు ప్రభుత్వం కృషి
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి




**హైదరాబాద్,ఆగస్ట్9(నమస్తే ఉదయం):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించింది. హైదరాబాదులోని బంజారాహిల్స్‌లో ఉన్న కుమ్రం భీమ్ ఆదివాసి భవన్‌లో జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ంచాయితీరాజ్ శాఖామాత్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసులది ప్రత్యేకమైన సంస్కృతి అని, ఈ సంస్కృతి పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని కొనియాడారు. సీతక్క మాట్లాడుతూ 'ఆదివాసీ సంస్కృతి ప్రత్యేకమైనది, ప్రాచీనమైనది, శాస్త్రీయ మైనదని, ఒకప్పుడు ధనికులు చీదరించుకున్న ఆదివాసీ సంస్కృతే ఇప్పుడు శాస్త్రీయమైనదని, ఆరోగ్యకరమైనదని పాటిస్తున్నారు. ఉదాహరణగా ఇప్ప పువ్వులను తీసుకుంటే... ఇప్ప పువ్వు, కాయల నుంచి ఎన్నో రకాల ఆహార పదార్థాలు, నూనెలు, చివరికి కల్లును కూడా ఆదివాసీలు తయారు చేసుకుంటారు. కాబట్టి ఇప్ప పువ్వుల చెట్టు వంటి ఎన్నో రకాల చెట్లను ఆదివాసీలు కొట్టక అటవీ సంరక్షణ చేస్తుంటారు. ఇలాంటి ఆదివాసీ జీవనమే నాగరిక ప్రజలకు కూడా ఆదర్శం, ఆచరణీయం' అన్నారు. వేడుకలలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన తెగలకు చెందిన ఆదివాసీ కళాకారులు తమ ఆటపాటలతో అతిథులను ఆహ్వానం పలికారు. అనంతరం అతిథులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద, కుమ్రం భీమ్, రాంజీ గోండ్ విగ్రహాల వద్ద పూజలు చేశారు. ఆ తరువాత ఆదివాసీ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ ఉత్పత్తులు,

మిగతా.. 2లో



## రేవంత్ రెడ్డి అసమర్థత వల్లనే సుంకిశాల ప్రమాదం

- పరిపాలన మీద పట్టులేని విషయం తెలిసిపోతోంది
- ప్రభుత్వం తప్పు లేకుంటే ఎందుకు వారం రోజులపాటు దాచి ఉంచింది?
- ఇక్కడకు ఎందుకు కేంద్ర సంస్థ వస్తలేదు?
- జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయండి
- కాంట్రాక్ట్ సంస్థను బ్లాక్ లిస్ట్ పెట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,ఆగస్ట్ 9(నమస్తే ఉదయం):**
ఈ ప్రమాదానికి పూర్తి బాధ్యత పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ దే. అసెంబ్లీ సమావేశం రేవంత్ రెడ్డి అసమర్థత చేతగానితనం చేవ లేని తనం వల్లనే సుంకిశాల ప్రమాదం జరిగింది.ప్రభుత్వం తప్పు లేకుంటే ఎందుకు వారం రోజులపాటు దాచి ఉంచింది? అసెంబ్లీ సమావేశాలు జరగుతున్న సమయంలో ఆగస్ట్ 2న ఈ ప్రమాదం జరిగింది. ఈ విషయాన్ని ప్రభుత్వం సమావేశాల్లో స్టేట్ మెంట్ చేయాలి. ఈ ప్రమాదం జరిగినప్పుడు అసెంబ్లీ జరుగుతోంది. కానీ చెప్పలేదు. ఈ ప్రభుత్వానికి ఈ ప్రమాదం జరిగిన విషయం తెలియదా? తెలిసి పట్టించుకోలేదా ఒకవేళ మీకు ఈ విషయమే తెలియదంటే మాత్రం ఇది సిగ్గుచేటు. ఈ ప్రమాదం గురించి పక్కా మీకు తెలుసు.వారం రోజులు గోప్యంగా ఉంచారు. మీరు ఆగమాగం పనులు ప్రారంభించటంతో

మిగతా.. 2లో

## సుప్రీంలో కవిత బెయిల్ పిటిషన్

- సోమవారం విచారణకు వచ్చే ఛాన్స్

**న్యూఢిల్లీ,ఆగస్ట్9(నమస్తే ఉదయం):**



హైదరాబాద్: భారాస ఎమ్మెల్సీ కవిత సుప్రీకోర్టును ఆశ్రయించారు. దిల్లీ మద్యం విధానానికి సంబంధించి ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్లను తిరస్కరిస్తూ జులై 1న దిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జాబితాలో కవిత పిటిషన్ లిస్ట్ అయింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. గత ఐదు నెలలుగా కవిత తిహాడ్ జైలులోనే ఉన్న విషయం తెలిసిందే. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా జైలు నుంచి శుక్రవారం విడుదలయ్యారు. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో తిహాడ్ జైలు నుంచి 17 నెలల తర్వాత ఈ సాయంత్రం బయటకు వచ్చారు.

## తీహార్ జైలు నుంచి సిసోడియా విడుదల

- ఘనంగా స్వాగతం పలికిన ఆప్ మంత్రి అతిషి



**న్యూఢిల్లీ,ఆగస్ట్9(నమస్తే ఉదయం):**
ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీష్ సిసోడియా శుక్రవారం సాయంత్రం ఢిల్లీలోని తిహార్ జైలు నుంచి విడుదలయ్యారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆయన 17 నెలలుగా జైలు శిక్ష అనుభవిస్తున్నారు. సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన్ని పోలీసులు విడుదల చేశారు. సిసోడియా బయటకి రాగానే ఆప్ మంత్రి అతిషి, ఎంపీ సంజయ్ సింగ్ సహా కార్యకర్తలు స్వాగతం పలికారు. సత్యం గెలిచిందంటూ ఆప్ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ.. తాను బాబాసాహెబ్ అంబేడ్కర్‌కి రుణపడి ఉంటానన్నారు.


మిగతా.. 2లో

## నరేందర్ ఇంట్లో సోదాల్లో భారీగా నగదు లభ్యం

**ఇంట్లో రూ.2.93 కోట్ల నగదును స్వాధీనం**

**అత్యధికంగా నగదు పట్టుబడ్డ కేసుగా గుర్తింపు**

**నిజామాబాద్,ఆగస్ట్9(నమస్తే ఉదయం):**
ఎసిబి వలలో భారీ తిమింగలం పట్టుబడింది. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా అధికారులు అభివర్ణించారు. దీంతో నిందితుడు ఏమేరకు ఆస్తిపాస్తులను వెనకేసుకొచ్చాడో ఇట్టే అర్థమవుతుంది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్



మిగతా.. 2లో

## గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధం కావాలి

గద్వాల,ఆగస్టు9(నమస్తే ఉదయం): రాబోవు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు లో ఎంపీడీవోలు, ఎంపీఓ లు, ఈ - పంచాయతీ ఆపరేటర్లకు గ్రామపంచాయతీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ



పంచాయతీలలో ఓటరు జాబితాను రూపొందించడం పట్ల ఎన్నికలు నిర్వహించే అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో రూపొందించిన ఓటరు జాబితా ఆధారంగా గ్రామపంచాయతీ ఓటర్ లిస్టు తయారు చేయడం జరుగుతుందని, ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్ టి - పోల్ లో గ్రామపంచాయతీ ఓటర్ జాబితా నుండి వార్డుల వారిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వహించనున్న ప్రతి ఒక్కరు ఎలెక్షన్ పనులను నిబద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చేసేందుకు పూర్తి అవగాహన పెంపొందించు కోవాలని, ఎట్టి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా T-Poll లో ఓటర్ లిస్ట్ మెర్జింగ్ జాగ్రత్తగా చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ కాంతమ్మ, జిల్లా పంచాయతీ అధికారి శ్యామ్ సుందర్, శిక్షణ అధికారి రమేష్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓ లు, ఈ - పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభికి సమస్యలిస్తున్న కౌన్సిలర్

## మున్సిపాలిటీ సమస్యలపై కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి

కొత్తకోట,ఆగస్టు 9( నమస్తే ఉదయం): కొత్తకోట మున్సిపాలిటీకి ప్రతి నెల 7 లక్షల రూపాయల చొప్పున రావలసిన పట్టణ ప్రగతి నిధులు గత 16 నెలలనుండి రావడం లేదని ఈ మొత్తం కోటి పన్నెండు లక్షల వరకు నిధులు పట్టణానికి రావలసి ఉందని రాష్ట్ర ప్రభుత్వం నుండి వెంటనే విడుదల చేయించి పట్టణ సమస్యలను పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి 11వ వార్డ్ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ శుక్రవారం వినతి పత్రాని అందజేశారు.

ఈ సందర్భంగా భరత్ భూషణ్ మాట్లాడుతూ ... కొత్తకోట మున్సిపాలిటీ గత ప్రభుత్వంలో పట్టణానికి 20 కోట్లు మంజూరి అయిన విషయం పట్టణ ప్రజలందరికీ తెలిసిన విషయమే అని వీటిలోనుండి ఇప్పటి వరకు 6-7 కోట్ల, పనులకు మాత్రమే నిధులు మంజూరు అయ్యాయని. కానీ మిగిలా నిధుల రావడంలేదని చెప్పారు. ఎన్నికల కోడ్ కారణంగా మధ్యలో ఆగిపోయిన సిసి, రోడ్ పనులను చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు ఇప్పించి ఇట్టి పనులకు నిధులను మంజూరు చేయవలసిందిగా వినతిపత్రంలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కృష్ణమోహన్‌కి తమ సమస్యలపై వినతి పత్రం అందజేసిన అంగన్వాడీ టీచర్స్

గద్వాల, ఆగస్టు9(నమస్తే ఉదయం): గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్స్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.

హెల్పర్స్ & టీచర్స్‌లకు వేకెంట్ 8 ఏళ్ల నుండి ఇబ్బంది ఎదుర్కొంటున్నాం త్వరగా ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. రెండు apps పనిచేయకపోవడంతో ఇబ్బందిగా ఉన్నది రెండు కలిపి ఒక యాప్‌గా ఏర్పాటు చేయాలని కోరారు. అంగన్వాడి సెంటర్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే ఉండే విధంగా పని భారం తగ్గించాలని కోరారు. బిఎల్ఓ డిపార్ట్మెంట్ లో తీసివేయాలి పని భారం ఎక్కువగా ఉన్నది.అంగన్వాడి సెంటర్ లోని పిల్లలకు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు యూనిఫాంలో ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని కోరారు. బిఎల్ఓలకు ప్రభుత్వం నుండి రావలసిన వేతనాలు వెంటనే ఇప్పించగలరని.

అంగన్వాడి భవనాలకు మౌలిక సదుపాయాలను



కల్పించాలి అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో నూతన అంగన్వాడి భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యలను పరిష్కరించే విధంగా నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఇందిరమ్మ, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫ్యూచర్ స్టేట్

(మొదటి పేజీ తరువాయి)

నారాయణ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన హైదరాబాద్ 4.0 సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ ఏర్పాటు తదితర ప్రణాళికల్లో భాగస్వామి కా వాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

### మీకు మంచి ప్రతిఫలం

అమెరికాలో ఐటీ కంపెనీలు నడుపుతున్న వాళ్లు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టాలని, హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి డాల్‌సలో ఐటీ సర్వీస్ అలయన్స్ మీట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. "మీరు పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్తులో మంచి పెట్టుబడిగా మారుతుంది. ఎన్నో ఏళ్లు కష్టపడి చరిత్రాత్మక హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనమంతా కలిసి ప్రపంచ స్థాయిలో నాలుగో సిటీని తయారు చేసుకుందాం" అని పిలుపునిచ్చారు. అయితే.. అమెరికాలోని అన్ని ప్రతిష్ఠాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా ఐటీ సర్వీసెస్ అలయన్స్ ఈ ఏడాది చివర్లో తమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అలయెన్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు.

### హైదరాబాద్‌లో ఆమ్జెన్ రిసెర్చ్ సెంటర్

అమెరికాలోని అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ త్వరలో హైదరాబాద్‌లో కొత్తగా రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాన్ని ప్రారంభించనుంది. హైటెక్ సిటీలో దీనిని ప్రారంభించనుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో శాన్‌ఫ్రాన్సిస్కోలోని ఆమ్జెన్ ఆర్ అండ్ డీ కేంద్రంలో కంపెనీ ఎండీ డేవిడ్ రీస్, నేషనల్ ఎగ్జిక్యూటివ్ సోమ్ చటోపాధ్యాయ సమావేశమై ఈ నిర్ణయం ప్రకటించారు. ఈ ఏడాది చివరి త్రైమాసికం నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తామని చెప్పారు. రేవంత్ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆమ్జెన్ తమ ఆర్అండ్‌డి కేంద్రంగా హైదరాబాద్‌ను ఎంచుకోవటం గర్వించదగ్గ విషయమన్నారు. బయో టెక్నాలజీ రంగంలో హైదరాబాద్ ప్రాధాన్యం మరింత ఇనుమడిస్తుందని అభిప్రాయపడ్డారు. బయో టెక్నాలజీ రంగంలో తమ కంపెనీ 40 సంవత్సరాలుగా పని చేస్తోందని, వంద దేశాల్లో కార్యకలాపాలు విస్తరించి ప్రపంచంలోనే అగ్రగామి సంస్థగా గుర్తింపు సాధించామని ఆమ్జెన్ ఎండీ డాక్టర్ రీస్ అన్నారు.

### గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు..

రాజధానిలో దశలవారీగా రూ.3,350 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నామని, 'నెక్ట్స్ జనరేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ గ్రీన్ డేటా సెంటర్'ను నిర్మిస్తామని ఆరమ్ ఈక్విటీ పార్ట్‌నర్స్ సంస్థ ప్రకటించింది. సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబుతో ఆ సంస్థ సీఈవో, చైర్మన్ వెంకట్ బుస్సా భేటీ అయ్యారు. అనంతరం తెలంగాణలో విస్తరణ ప్రణాళికలతో పాటు భారీగా పెట్టుబడులను ప్రకటించారు. ఆరమ్ సంస్థ నిర్ణయంపై సీఎం రేవంత్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రీన్‌డేటా సెంటర్ ఏర్పాటుతో రాష్ట్రంలో భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

### పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల స్థాయికి: మంత్రి శ్రీధర్ బాబు

రాబోయే పదేళ్లలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ల (రూ.80లక్షల కోట్లు) స్థాయికి తీసుకుపోవాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకన్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్‌ను పునర్నిర్మించే వ్యూహంతో ఉన్నామని వివరించారు. హైదరాబాద్ త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీ సెంటర్‌గా అవతరిస్తుందని చెప్పారు. టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూల వాతావరణం ఉందని, యునికార్న్ ప్రతినిధులు హైదరాబాద్‌ను సందర్శించాలని ఆహ్వానించారు.

## రేవంత్ రెడ్డి అసమర్థత వల్లనే సుంకిశాల ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రమాదం జరిగిందని అధికారులే చెబుతున్నారు..

అధికారులు చెప్పినా కూడా వినకుండా గేట్లు అమర్చటంతో ఈ ప్రమాదం జరిగింది.అదృష్టవశాత్తు కూలీలు షిఫ్ట్ మారినప్పుడు ప్రమాదం జరిగింది. లేకుంటే చాలా ప్రాణనష్టం జరిగేది. మంచి జరిగితే మాది. చెడు జరిగితే బీఆర్ఎస్ మీద తప్పుడు ప్రచారం చేసే చిల్లర ప్రయత్నాలు వద్దు. పురపాలక శాఖను పర్యవేక్షించకుండా ఉన్నా ముఖ్యమంత్రిదే దీనికి బాధ్యత. మళ్లీ మాపైనే చిల్లర దాడి. చిల్లర ప్రయత్నం .

వీళ్లు మంచి జరిగితే మాది. లేదంటే ఇతరుల తప్పు అని ప్రకటిస్తారు. బాధ్యతల నుంచి తప్పించుకొని గత ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేయటం సిగ్గుచేటు.ఎన్నికల్లో ప్రయోజనం కోసం కాలేశ్వరం పైన చేసిన అడ్డగోలు వాదనలు తేలిపోయి ంది. 12 లక్షల క్యూసెక్కుల వరద వచ్చిన ప్రాజెక్టు చెక్కు చెదరకుండా ఉన్నది. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా విఫలమైతే మరి ఇప్పుడు ఈ ప్రభుత్వం ఏ విధంగా రిజర్వాయర్లను పంపించేసి నీలో నింపుతుంది. నీళ్ల విషయంలో కెసిఆర్ విజయాలను అంగీకరించలేని కురచమనస్తత్వంతోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. కాళేశ్వరంలో జరిగితే ఎన్డీఎస్ఏ వస్తది. ఆగమేఘాల మీద రిపోర్ట్ ఇస్తారు. మరి ఇక్కడకు ఎందుకు కేంద్ర సంస్థ వస్తలేదు. ఇది కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు అని అనుకోవాలె. ఈ అంశంపై జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయండి. సంఘటన స్థలంలోనే భట్టి గారు ఈ ప్రకటన చేయాలె.ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యం. పరిపాలన మీద పట్టులేని విషయం తెలిసిపోతోంది.

ఈ విషయంలో తప్పించుకుంటామంటే ప్రజలకు అన్ని విషయాలు తెలుసు.సుంకేశాల ప్రాజెక్టు ఇంజనీరింగ్ లోపం లేదు ఈ రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన విధానంలో లోపం ఉన్నది.కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు విధానం తప్ప%ౠ% ఇప్పటిదాకా తీసుకొచ్చిన విధానాలు ఏంటిదో చెప్పాలి..

మేడిగడ్డలో జరిగిన సంఘటనను మేము దయలేదు. ఎన్నికల కోడ్ ఉన్న సరే ప్రమాదం జరిగిన విషయాన్ని చెప్పాం. ఘటన జరిగిన గంటల్లోనే మేము లోపాలు సర్దుతామని ఎల్ అండ్ టీ చెప్పింది. మాకు సీక్రెసీ మెయింటెన్ చేయాల్సిన అవసరం లేకుండే. కానీ ముఖ్యమంత్రి ఎందుకు ఈ విషయాన్ని దాచారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు హైదరాబాద్ లోనే సీఎం ఉన్నారు. ఆ మరునాడే దాని మీద పర్యవేక్షణ లేకుండా అమెరికా వెళ్లారు. మీకు చిత్తశుద్ధి ఉంటే కాంట్రాక్ట్ సంస్థను బ్లాక్ లిస్ట్ పెట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. భట్టి విక్రమార్క ఇతరులపై తప్పుడు ప్రచారాలు చేయవద్దు.ఒకవేళ ముఖ్యమంత్రి ఈ విషయం తెలియకపోతే ఆయన పరిపాలన పట్టు లేనట్లే.సుంకిశాల ప్రమాదానికి కారణమై రాష్ట్ర సొమ్మును ప్రభుత్వం దుర్వినియోగం చేసింది.

కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో దీనికోసం ప్రతిపాదన చేశారు..అప్పట్లో మాకు అన్యాయం చేయవద్దంటూ రైతులు అడ్డుకోవటంతో అక్కడ ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ కూడా చనిపోయారు..గత ప్రభుత్వాల హయాంలో రెండు, మూడు దశలు అంటూ ప్రభుత్వం ప్రతిపాదన తెచ్చారు.కానీ రైతులు మళ్లీ అడ్డుకోవటంతో ఈ ప్రాజెక్ట్ ఆగిపోయింది.ఆ తర్వాత కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఏక బిగిన సాగునీటి ప్రాజెక్ట్ లు చేపట్టారు.రైతుల్లో విశ్వాసం నింపటంతో సుంకిశాలను రైతులు అడ్డుకోలేదు. ఎలిమినేటి ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు ఎత్తిపోయాలంటే సాగర్లో 510 అడుగుల నీళ్లు ఉంటేనే నీళ్లు తీసుకోవటం సాధ్యమవుతుంది.సుంకిశాలలో మాత్రం 462 అడుగులు ఉన్నా సరే నీళ్లు తీసుకోవచ్చు.రాబోయే 50 ఏళ్లలో హైదరాబాద్ నీటి అవసరాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారు.నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ ప్రజా ప్రతినిధులంతా కలిసి మేము అప్పుడు దీన్ని శంకుస్థాపన చేశాం. శరవేగంగా ప్రాజెక్ట్ కు ముందుకు తీసుకెళ్లాం. మూడు పైప్ లైన్ల ద్వారా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుంది.

కృష్ణానది కి మూడు, నాలుగేళ్లు వరద రాకపోయిన డెడ్ స్టోరేజ్ నుంచి సుంకిశాల ద్వారా నీళ్లు తేవచ్చు. ఓఆర్ఆర్ చుట్టు ఒక రింగ్ మెయిన్ చేయాలనే ఉద్దేశంతో గోదావరి, కృష్ణా నీళ్లు తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ విషయాలు ఏమీ తెలియవు.ఢిల్లీ, బెంగళూరు లాంటి చాలా నగరాల్లో భారీగా కొరత ఉంది.దేశ రాజధాని ఢిల్లీలో నీటి కోసం యుద్దాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ లో మాత్రం ఆ పరిస్థితి లేదు. హైదరాబాద్‌కు తాగు నీటి కరువు ఉండకుండా చేసేందుకే ఈ ప్రాజెక్ట్ చేపట్టాం. సీతారామా ప్రాజెక్ట్ గురించి భట్టి గారు బిల్డప్ ఇచ్చారు. కానీ ఆ ప్రాజెక్ట్ ను చేపట్టింది, పూర్తి చేసింది కూడా కేసీఆర్.కేసీఆర్ పూర్తి చేసిన పథకాన్ని మీరు పూర్తి చేసినట్టు చెప్పుకున్న ప్రజలకు అన్ని విషయాలు తెలుసు.సుంకిశాలను చాలా వేగంగా పనులు పూర్తి చేశాం. ఒక్క మోటార్ ఫిట్టింగ్ పనులు మాత్రమే ఉండే.2024 సమ్మర్ నాటికి పూర్తి చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాం.కానీ ఈ ప్రభుత్వం మొత్తం పనులను పెండింగ్ పెట్టారు.పురపాలక శాఖలో మొత్తం పనులను పడకేశాయ.సుంకిశాల పనులను పక్కన పెట్టారు.మొన్నటి ఎండకాలంలో హైదరాబాద్ ట్యాంకర్లు రావటంతో ప్రభుత్వం మీద తీవ్ర విమర్శలు వచ్చాయి.ముఖ్యమంత్రి మీద కూడా విమర్శలు రావటంతో రెండు, మూడు నెలల కిత్రం దున్నపోతు నిద్ర వీడారు.ఆ తర్వాత అధికారులను ఒత్తిడి పెట్టి ఆగమాగం పనులు చేపట్టారు. ఈ ప్రమాదం ఎందుకు జరిగిందని జలమండలి అధికారితో వివరంగా మాట్లాడాను.

## హైకోర్టు ఏజీపీగా గద్వాల వాసి మలిచేటి ఆనంద్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఎల్ఎల్ఎం అమెరికాలో చదివారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మలిచేటి రాజీవ్ రెడ్డి సోదరుడు ఆనంద్ రెడ్డి. ఈ సందర్భంగా ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన విధులను ఎలాంటి పక్షపాతం, తారతమ్యం లేకుండా నిర్వర్తిస్తానన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన న్యాయ అధికారులు, ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా నడిగడ్డ వాసి ఆనంద్ రెడ్డికి హైకోర్టు ఏజీపీగా నియమితులవడం పట్ల ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూలై 15 న జీవో ఇచ్చామని.. 18 జూలైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూలై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. రాష్ట్ర బ్జడెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి,500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాప్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్లన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు.

తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండించేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్‌పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## నరేందర్ ఇంట్లో సోదాల్లో భారీగా నగదు లభ్యం

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంట్లో రూ.2.93 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆయన బ్యాంకు ఖాతాలో మరో కోటి రూపాయలు ఉన్నట్టు గుర్తించారు. 50 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలతో పాటు విలువైన 17 ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.6.07 కోట్ల రూపాయలుగా ఎసిబి అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా ఎసిబి అధికారులు పేర్కొంటున్నారు. ఎసిబి డిఎస్‌పి నేతృత్వంలో శుక్రవారం తెల్లవారుజామున నగరంలోని వినాయక్‌నగర్‌లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంటికి వెళ్లి సోదాలు మొదలుపెట్టారు. అదే సమయంలో మూడుచోట్ల ఎసిబి అధికారులు తనిఖీలు చేశారు. ఆయా సోదాల్లో భాగంగా ఆయన ఇంట్లో భారీగా నగదు లభ్యం కావడంతో కౌంటింగ్ మిషన్‌లను అప్పటికప్పుడు తెప్పించి నగదును లెక్కించారు. నగదు నిల్వలను చూసి ఎసిబి అధికారులు సైతం నివ్వెరపోయారు. చిన్న చిన్న మూటల్లో 500 రూపాయలను కట్టలు కట్టి ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆయన ఇంట్లో ఉన్న ఆభరణాలతో పాటు నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలలో విలువైన స్థలాలకు సంబంధించి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాల విలువ సుమారు 6 కోట్ల పైచిలుకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అలాగే నరేందర్‌తో పాటు ఆయన భార్య, తల్లి బ్యాంకు ఖాతాల్లోనూ కోటి రూపాయలు సైతం గుర్తించారు. నిందితుడు నరేందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నరేందర్ మున్సిపాలిటీలో క్లర్క్‌గా ప్రస్థానం మొదలుపెట్టి రెవెన్యూ అధికారిగా 20 ఏళ్లుగా పాతుకుపోయి పని చేస్తున్నాడు. గతంలోనూ అధికారులు నరేందర్ అక్రమాలను గుర్తించి ఒక్కసారి సస్పెండ్ చేశారు. తాజా దాడులు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి.

## తీహార్ జైలు నుంచి సిసోడియా విడుదల

(మొదటి పేజీ తరువాయి)

మహనీయుడికి తన రుణం ఎలా చెల్లించాలో అర్థం కావట్లేదని వ్యాఖ్యానించారు. జైలు నుంచి బయటకు రాగానే ఆయన నేరుగా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నివాసానికి బయలుదేరారు. కాగా ఇదే కేసులో కేజ్రీవాల్‌ని ఈడీ, సీబీఐ అరెస్ట్ చేశాయి. ఈడీ కేసులో ఆయనకు బెయిల్ మంజూరు కాగా.. సీబీఐ కేసులో ఇంకా శిక్ష అనుభవి స్తున్నారు. లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన మనీశ్ సిసోడియా బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు ఉత్తర్వులిచ్చింది. రూ.10 లక్షల వ్యక్తిగత పూచీకత్తు, ఆ మొత్తానికి ఇద్దరు షూరిటీలతో ఆయనను విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది. బెయిల్ సందర్భంగా ఆయనకు కొన్ని షరతులు విధించింది. సిసోదియా తన పాస్‌పోర్ట్‌ను అప్పగించాలని, సాక్షులను ప్రభావితం చేయకూడదని కోర్టు ఆదేశించింది. సిసోదియాకు బెయిల్ వచ్చిందని తెలిసిన వెంటనే ఢిల్లీ విద్యాశాఖ మంత్రి అతిషి తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. కన్నీళ్లు తెచ్చుకున్నారు. ఆ వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయడంతో తెగ వైరల్ అవుతోంది. ఓ స్కూల్‌లో విద్యాశాఖ మంత్రి అతిషి ప్రసంగిస్తున్నారు. ఇంతలో విషయం తెలిసి బాధ పడ్డారు. మాటలు ఆపేసి.. తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. పక్కనున్న వారు మంచినీరు ఇవ్వగా కొన్ని తాగారు. తర్వాత కూడా చాలా బాధ పడుతూ మాట్లాడారు.

## బ్యాంక్ ఖాతాకు నలుగురు నామినీలు

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారాలకు బదులు ప్రతినెలా 15వ తేదీతో పాటు నెల చివరి రోజుకు మార్చాలని బిల్లు ప్రతిపాదించింది.

సహకార బ్యాంక్‌ల్లో చైర్మన్, పర్మినెంట్ డైరెక్టర్లు మినహా మిగతా డైరెక్టర్ల పదవీకాలాన్ని 8 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు పొడిగించాలని బిల్లు ప్రతిపాదించింది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1934, బ్యాంకింగ్ నియమాళి చట్టం 1949, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1955, బ్యాంకింగ్ కంపెనీస (అక్విజిషన్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ అండర్ టేకింగ్స్) చట్టం 1970, బ్యాంకింగ్ కంపెనీ (అక్విజిషన్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ అండర్‌టేకింగ్స్) చట్టం 1980లను సవరించాలని కూడా బిల్లు ప్రతిపాదించింది.

### భారతీయ వాయుయాన్ విధాయక్ బిల్లుకు ఆమోదం

దేశంలో విమానయాన రంగ అభివృద్ధి మరింత పుంజుకోనుంది. ఇందుకు దోహదం చేసే 'భారతీయ వాయుయాన్ విధాయక్ బిల్లు'కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. 1934 నాటికి ఎయిర్‌క్రాఫ్ట్ చట్టం స్థానంలో ప్రభుత్వం ఈ బిల్లు తీసుకొచ్చింది. దీంతో దేశంలో పౌర విమానయాన వ్యాపారం మరింత సులభతరం అవుతుందని భావిస్తున్నారు. ఈ బిల్లును ప్రవేశపెడుతూ దేశంలో విమాన చార్జీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు.

## ఘనంగా ఆదివాసీ దినోత్సవం


(మొదటి పేజీ తరువాయి)

హస్తకళలను తిలకించి కొన్ని కళాఖండాలను కొనుగోలు చేశారు.

కార్యక్రమాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులు, ఆటగాళ్లు, కుటీర పరిశ్రమల బృందాలను అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జాటోత్ రాంచందర్ నాయక్, డాక్టర్ మురళీ నాయక్ భూక్యా (మహబూబాబాద్), బెల్లయ్య నాయక్, ట్రైకార్ ఛైర్మన్, డా ఎ.శరత్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కె. సీతాలక్ష్మి, సెక్రటరీ, గురుకులం, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, కుల పెద్దలు, మేడారం జాతర పూజార్ల సంఘం అధ్యక్షులు దిద్దబోయిన జగ్గారావు బృందం తదితరులు పాల్గొన్నారు. అతిథులకు ఆదివాసీ వంటకాలతో విందు భోజనం ఏర్పాటు చేశారు.

# గత పాలకుల వల్లే విద్యా వ్యవస్థ నిర్వీర్యం

## – ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

**కొత్తకోట, ఆగస్టు 9(నమస్తే ఉదయం):** గత పాలకుల వల్లే విద్య వ్యవస్థ ను భ్రష్టు పట్టించారని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం అనే కార్యక్రమంలో భాగంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ముఖ్య అతిథులుగా హాజరై పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించి, పాఠశాల ఆవరణంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం, కార్యక్రమాన్ని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటాలని చెప్పారు.గత పాలకులు ఏడు లక్షల కోట్లు అప్పులు చేసి దోసుకున్నారే తప్ప విద్య,వైద్యాన్ని రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకునే పాపాన పోలేదని చెప్పారు.

ప్రత్యేకంగా బాలికల పాఠశాలలో టాయిలెట్స్, క్లాసు రూమ్స్, సైన్స్ ల్యాబ్,చిన్నచిన్న మౌలిక వసతులు కూడా గత పాలకులు కల్పించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్య వైద్యం పట్ల మొదట గా విద్య పట్ల ప్రాధాన్యత ఇస్తున్నారని పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారని చెప్పారు, బాలికల హై స్కూల్ ను ఇదే ప్రాంగణంలో ఆరు నెలల లోపే భవనాన్ని నిర్మించి తీరుతానని విద్యార్థులకు ఎమ్మెల్యే చెప్పారు. రాష్ట్రంలో గవర్నమెంట్ స్కూల్లో గొప్ప గొప్ప చదువులు చదివిన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులను మంచి విద్యాబోధన అందించి తీర్చిదిద్దాలని కోరారు. అలాగే కొత్తకోట పట్టణంలో త్వరలోనే 50 పడకల ఆసుపత్రికి కూడా మంజూరు చేయిస్తానని చెప్పారు.అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొత్తకోట,మదనాపురం మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్,చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి గోవింద రాజు, ఎంఈఓ కృష్ణయ్య, మున్సిపల్ చైర్మన్ సుకేశినివిశ్వేశ్వర్, కాంగ్రెస్ నాయకులుపల్లెపాగుప్రశాంత్, బోయేజ్,కృష్ణారెడ్డి, బీచుపల్లి,పోతులపల్లి శ్రీనివాసులు,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, వేముల శ్రీనివాసరెడ్డి, మిషేక్ ,సుభాష్, సందవెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ శశాంక్‌కు కరచాలనం చేస్తున్న మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు దండు ఇస్తారి

# రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

### కలెక్టర్ శశాంక్‌ను కోరిన సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి

**శంషాబాద్, ఆగస్టు 9(నమస్తే ఉదయం):** రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంకును శంషాబాద్ మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు, సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి కోరారు. గత అనేక నెలలుగ పెండింగ్ లో ఉన్న రెవిన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా శశాంక్ శుక్రవారం శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ శశాంక్ ను కలిసి రెవిన్యూ సమస్యలతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో సమస్యలను కలెక్టర్ కు వివరించారు. విరాసత్, మోటేషన్, కుటుంబ సభ్యుల మధ్య భూ పంపిణీ పరిష్కారాన్ని అమలు చేయడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని దండు ఇస్తారి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు . రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు విసిగివేసారి పోతున్నారని సుదూరంలో ఉన్న కలెక్టర్ కార్యాలయానికి తిరుగలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యలను తాను పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## కాచారం - జూకల్ రహదారిని

# మరమ్మతు చేయండి

### - జూకల్ మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




**శంషాబాద్, ఆగస్టు 9( నమస్తే ఉదయం):** శంషాబాద్ మండలంలోని జూకల్ – కాచారం రహదారి అధ్వానంగా మారిందని దానిని వెంటనే మరమ్మతు చేయాలని జూకల్ గ్రామ మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జూకల్ రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ పాస్ నిర్మాణం కొనసాగుతున్నందున ఆ రహదారిని రైల్వే అధికారులు మూసివేశారని దీనితో జూకల్ గ్రామస్తులు కాచారం మీదుగా ప్రయాణం చేయాల్సి వస్తుందని తెలిపారు. జూకల్ కాచారం రహదారి అడుగడుగున గుంతలు పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీనిని గమనించి వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు. రైల్వే గేటు మూసివేయడంతో కాచారం రోడ్డుపై రాకపోకలు విపరీతంగా పెరిగిపోతాయని రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉన్నందున వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజలకు సౌకర్యం కలిగించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జోక్యం చేసుకొని ఈ రోడ్డును వెంటనే బాగు చేయించాలని కోరారు.

# మొక్కల పెంపకంలో పెద్ద తూప్రా ఆదర్శంగా నిలవాలి

### - మాజీ సర్పంచ్ వెంకటయ్య

**శంషాబాద్,ఆగస్టు 9( నమస్తే ఉదయం):** మొక్కల పెంపకంలో పెద్ద తూప్రా గ్రామం మండలంలోనే ఆదర్శంగా నిలవాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్. శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం పెద్ద తూప్రా గ్రామంలోని డంపింగ్ యార్డ్ వద్ద పాఠశాల విద్యార్థులతో కలిసి 1000 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చిటికెల వెంకటయ్య మాట్లాడుతూ పచ్చదనాన్ని




పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉన్నదని సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ ముందు మొక్కలను నాటి వాటిని బాధ్యతతో పెంచాలని ఆయన సూచించారు. గ్రామాలలో పచ్చదనం ఉంటేనే సకాలంలో వర్షాలు కురవడంతో పాటు స్వచ్ఛమైన గాలి లభిస్తుందని చిటికెల వెంకటయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేందర్ మాజీ ఉపసర్పంచ్ దిద్యాల వెంకటయ్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుకలు



**కొత్తకోట,ఆగస్టు9(నమస్తే ఉదయం):** మండలంలోని కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానములో నాగ పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నాగపంచమిని పురస్కరించుకుని మహిళలు పెద్ద సంఖ్యలో దేవాలయానికి చేరుకొని భక్తిశ్రద్ధలతో నాగదేవతలకు పాలు పోశారు. అర్చకులు నాగదేవతలకు అర్చనలు చేసి మహామంగళహారతి సమర్పించారు. అనంతరం భక్తులు శ్రీకోటిలింగేశ్వరస్వామి ,శ్రీజ్ఞానాంబికదేవిని దర్శించుకొని అర్చనలు చేసుకొన్నారు.



## ఘనంగా శివరాంపల్లి అంబాయమ్మ దేవాలయం

# మొదటి వార్షికోత్సవం

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 9(నమస్తే ఉదయం):** శివరాంపల్లిలోని అంబాయమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవం వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. శుక్రవారం తెల్లవారుజామున అంబాయమ్మ అభిషేకము వేద పండితులు నడుమ నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో గణపతి హెూమం నిర్వహించారు. ఈ హెూమంలో స్థానిక వాసులైన పిట్టల లక్ష్మణ్, రాజేంద్రనగర్ రిపోర్టర్ రవికుమార్ , శివముదిరాజ్ ,వాసు గౌడ్ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటి వార్షికోత్సవ ఉత్సవానికి మణికొండ మున్సిపల్ చైర్పర్సన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు తాజ్ భాయ్ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కుక్కల శ్రీనివాస్ పిట్టల వినయ్, విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు ఇరువురిని ఘనంగా సత్కరించి ప్రసాదాలను అందజేశారు.

అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానికులుగా గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి

# ఒక మొక్కను నాటాలి

**వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండండి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**కొత్తకోట, ఆగస్టు 9( నమస్తే ఉదయం):** ప్రతి ఒక్కరు ప్రతి ఇంటికి దగ్గర ఒక మొక్కను నాటాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఫ్రైడే సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని 14 వ, వార్డు ఎస్సీ కాలనీ లో శుక్రవారం స్వచ్ఛదనం, పచ్చదనం అనే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డెంగు,మలేరియా, టైఫాయిడ్, విష జ్వరాలు ఈ వర్షాకాలంలో ఎక్కువగా ప్రబోలుతున్న తరుణంలో ప్రజలు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిల్వలపై మూతలు ఉంచుకోవాలని చెప్పారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు ఎంతవరకు అవగాహన కల్పిస్తున్నారనిఅంగన్వాడి,ఆశ కార్యకర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుకేశిని విశ్వేశ్వర్, వార్డ్ కౌన్సిలర్ పద్మ అయ్యన్న, 11వ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్, స్పెషల్ ఆఫీసర్ స్వర్ణసింగ్,మున్సిపల్ కమిషనర్ సూర్యకుమార్, సిఐటియు నాయకులు నిక్సన్, తదితరులు పాల్గొన్నారు.




## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో

# దేశాన్ని కాపాడుకుందాం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9(నమస్తే ఉదయం):** నాడు దేశ స్వాతంత్రం కోసం పిలుపునిచ్చిన మహెూన్నత ఉద్యమం క్విట్ ఇండియా స్ఫూర్తితో నేడు దేశాన్ని స్వదేశీ కార్పొరేట్ శక్తుల నుండి కాపాడుకుందామని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, వివి నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర కమిటీ మేరకు గద్వాల సిఐటియు కార్యాలయంలో బడ్జెట్ కేటాయింపుల్లో కోతలను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాడు దేశ స్వాతంత్రం కోసం సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలు క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేశారని నేడు అదే స్ఫూర్తితో దేశాన్ని కేంద్ర ప్రభుత్వ కార్పోరేట్ శక్తుల హస్తాల నుండి విడిపించడానికి కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని అన్నారు. బడ్జెట్ కేటాయింపులలో వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చారని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చర్యలు వేగంగా చేస్తున్నారని విమర్శించారు. స్వయం ఉత్పత్తి ఆధారిత వ్యవస్థను కాకుండా దిగుమతి ఆధార వ్యవస్థను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. వ్యవసాయ పారిశ్రామిక రంగాలతో పాటు గ్రామీణ ఉపాధి హామీకి బడ్జెట్లో కోతలు విదించారని దీనివల్ల ఉపాధి అవకాశాలు సన్నగిల్లి ఆదాయ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

బడ్జెట్లో సామాన్యులను పేదలను ఆకాశానికి ఎత్తారని కానీ కార్పొరేట్ వ్యక్తులకు మాత్రం పన్నులలో రాయితీలు కల్పించే ఆ భారాన్ని పేదలపై నెట్టి వేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈరోజు కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉండే సంఘటితంగా పోరాడినప్పుడే దేశానికి కాపాడుకోగలమని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ, రాజోలి మండల కార్యదర్శి లక్ష్మన్న,ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సీతారాం, రైతు సంఘం నాయకుడు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులతో అప్రమత్తం

**భద్రాచలం,ఆగస్ట్9(నమస్తే ఉదయం):** వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలుతున్నాయని వాటి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి ప్రజలు, విద్యార్థులకు సూచించారు. పట్టణంలో వరదనీటితో బురదమయంగా మారింది. వ్యాధులు, వారికి అందుతున్న వైద్య వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రజలకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగాలు ప్రబలే కాలం అయినందున అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అన్నపురెడ్డిపల్లిలోని కస్తూర్బా, గిరిజన బాలికల వసతి గృహాలను డీఎంహెచ్ఓ పరిశీలించి, విద్యార్థులకు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

## ఊట్కూర్ నూతన ఎస్ఐగా

# బాధ్యతలు తీసుకున్న కృష్ణంరాజు

**ఊట్కూర్ ,ఆగస్టు9(నమస్తే ఉదయం):** ఊట్కూర్ ఎస్సైగా ఎస్ కృష్ణంరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణంరాజు ఇంతకుముందు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల డిటిసి ట్రైనింగ్ సెంటర్లో విధులు నిర్వర్తించి బదిలీపై ఊట్కూర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి ఊట్కూర్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలని, ప్రజాల ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.







# చదువుతోనే ముందడుగు వేయాలి

### – ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి

**గద్వాల,ఆగస్టు9(నమస్తే ఉదయం):** విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితా దేవి అన్నారు. ఆదివాసుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మధ్యాహ్నం మండల పరిధిలోని వీరాపురం గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాలల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి మాట్లాడుతూ... హరిజనులు గిరిజనులు అనే తేడా రానివ్వవద్దని, అందరికీ సమానంగా బ్రతికే హక్కు ఉందన్నారు. బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, భావితరాలకు మీరే పునాదులని అన్నారు. చిన్న వయస్సులో పెళ్లి చేసుకుని ఇబ్బందులు పడవద్దని, ఇంటర్నెట్ సదుపాయాన్ని ఉపయోగించుకొని ఉన్నత స్థితికి చేరాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ శివ ప్రసాద్, యశోద, ప్రిన్సిపల్ వనజ, అడ్వకేట్ లక్ష్మన్న, ఏఎస్ఐ సి లక్ష్మయ్య పాల్గొన్నారు.




కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్‌పిలు

## ఆర్‌పిలకు కనీస వేతనం ఇవ్వాలని
# కలెక్టర్, ఎమ్మెల్యేలకు వినతి

**కొత్తకోట, ఆగస్టు 9,(నమస్తే ఉదయం):**
ప్రభుత్వ పథకాలు తమ వంతుగా ప్రజలకు చేరవేస్తూ పనిచేస్తున్న ఆర్ పి రిసోర్స్ పర్సన్ లకు కనీస వేతనము 26,000 నెలకు ఇవ్వాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆర్ పి లు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ పి లు మాట్లాడుతూ... ఆర్ పి లకు పని ఒత్తిడితో పాటు వేతనాలు గిట్టుబాటు కావడం లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం ద్వారా 10 లక్షలు, ఇన్సూరెన్స్ సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్, ఐడి కార్డులను, హెల్త్ కార్డులను, పిఎఫ్, ఈ ఎస్ ఐ, సౌకర్యం కల్పించి మూడు నెలల పెండింగ్ వేతనాలువెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఆర్పి లు పి జగదీశ్వర్ రెడ్డి, లావణ్య,సౌజన్య, పి సుజాత, ఏ పద్మ,పి సోనీ, లక్ష్మి, యాస్మిన్, స్వప్న, అంజున్,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట మున్సిపాలిటీలో విస్తృతంగా పర్యటించిన దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్


**కొత్తకోట,ఆగస్టు9(నమస్తే ఉదయం):**
కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి తో కలసి నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి పరిశీలించారు.



అనంతరం కొత్తకోట మున్సిపాలిటీలో శ్రీనివాస ఆటో కేర్, సాయి లక్ష్మీ దాబా, విశ్వ గాయత్రి శిల్ప నిలయం, శ్రీ. శ్రీనివాస మొబైల్ షాప్ ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి, అనంతరం పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఎమ్మెల్యే జిఎంఆర్ ఆశీర్వదించారు.

## మొక్కలు నాటి సంరక్షించే
# బాధ్యత స్వీకరించాలి

**మొయినాబాద్ ఆగస్టు 09 (నమస్తే ఉదయం):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామం లో గల ఎల్లమ్మ దేవాల ఆవరణలో నిర్వహించిన వంటి స్వచ్ఛదనం పచ్చదనం వనమహోత్సవ కార్యక్రమంలో విలేజ్ సెక్రెటరీ స్వప్న మాజీ సర్పంచ్ సద్గుణ చారి, మాజీ ఎంపీటీసీ, సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి అర్జున్, యువ నాయకుడు జీనుకుంట జనార్దన్,గ్రామస్తులు అందరూ కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు మొక్కలు నాటి అనంతరం, వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్నారు. నాటిన



మొక్కలను వృక్షంలా నీరు పోసి పెంచాలన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాదు వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యతేనని అన్నారు. భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ గ్రామస్తులు ,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ సంగీత, నృత్య కళాశాలలో ఆలరించిన సంగీత విభవరి

**మెహదీపట్నం, ఆగస్టు9(నమస్తే ఉదయం):**
గుడి మల్కాపూర్ లో అన్నమాచార్య సంగీత, నృత్య కళాశాలలో పండిట్ విష్ణు నారాయణ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కళాశాల తబల అద్యాపకులు కిషన్





శిష్యులు తబల విన్యాసం, అనంతరం హిందుస్తానీ గాత్రం అధ్యాపకులు చింతామణి శిష్య బృందం గాత్రం,సీనియర్ సితార్ విద్వాంసులు ఆకుల శ్రీనివాస్ గౌడ్ సితార్ విద్య కచేరి సంగీత విద్యార్థులను శ్రోతలను ఆలరింప చేశాయి. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కళాకారులను అభినందించారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**రాజేంద్రనగర్, ఆగస్ట్ 9(నమస్తే ఉదయం):**
కాటేదాన్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వివిధ మరమత్‌ల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండు గంటల వరకు గంగోత్రి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గంగోత్రి విద్యుత్ ఫీడర్ లైన్, గణేష్ నగర్, అమ్మ గార్డెన్, పయనీర్ పాఠశాల, బాబా టెంట్ హౌస్, కాటేదాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన పారిశ్రామిక వాడ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

### శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో...

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గోల్డెన్ సిటీ, డైమండ్ సిటీ, బెస్ట్ ప్రైస్ ,కాన్దారి హిల్స్ శ్రీదేవి కాలనీ, పహాడీ విద్యుత్తు ఫీడర్ పరిధిలో 11 నుండి 11:30 వరకు సులేమాన్ నగర్, చింతల్ మెట్ ,పహాడి, ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు సులేమాన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సులేమాన్ నగర్, కాజా హెూటల్, డైమండ్ సిటీ ప్రాంతాలు, బాసిత్ బాబా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు బాసిత్ బాబా నగర్, అక్బర్ హిల్స్, చింతల్ మెట్ ప్రాంతాలు, మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు చింతల్ మెట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వాదే ఇ సులేమాన్ నగర్, అక్బర్ హి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ హరినాథ చారి తెలిపారు.

### శంషాబాద్‌లో...

శంషాబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు కూడా విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన నర్కూడ, సుల్తాన్ పల్లి, కె బి దొడ్డి, అమ్మపల్లి, కాచారం, వర్ధమాన్ కాలేజ్, చౌదరిగుడ, నానాజీపూర్, కవ్వ గూడ, రాల్లగూడ మజీద్, మల్కారం, బోటి గూడ, రామంజపూర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ బాషా తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.

### గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో...

గగన్ పహాడ్ విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో మీనాక్షి విద్యుత్ ఫీడర్ పరిధి లో గల ప్రాంతాలైన శాతం రాయి, మీనాక్షి పేపర్ మిల్, సతం రాయి ధర్మ కాంట, శాతం రాయి పారిశ్రామికవాడ ప్రాంతాలలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు, శాతం రాయి విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఘన ప్రాంతాలైన బి ఈ లిమిటెడ్ కంపెనీ, పాశంబండ, సచిర్ ఇండియా, ఆర్ జి కె, మంజీరా కండక్టర్, వివిఎస్ఆర్ వెంచ ర్ ప్రాంతాలలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేరుద్దీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఆయన కోరారు.

### ఇబ్రహీంబాగ్‌లో...

నార్సింగి విద్యుత్తు సెక్షన్ పరిధిలోని ఓల్డ్ అల్కాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు కులి కుతుబ్షా కాలనీ, కేఎస్ఆర్ హిల్స్, స్కైలా, డైమండ్ హిల్స్, పెంటయ్య నగర్ ,వినాయక్ నగర్, ఉదయం 11 గంటల నుండి మూడు గంటల వరకు నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయి చంద్ర కాలనీ, గ్రీన్ స్పేస్, ఏజీవిల్ బెల్ట్, న్యూ అల్కాపురి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు అల్కాపూర్ రోడ్డు నెంబర్ 13 నుండి 25 వరకు బీరప్ప గుడి నుండి నార్సింగి మార్కెట్ వరకు,



ఫ్రెండ్స్ కాలనీ విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఉదయం 10:00 నుండి 11:30 వరకు ఫ్రెండ్స్ కాలనీ,ఫోకల్ వాడ, తనశా నగర్, కూడా కాలనీ, సెక్రటేరియట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 1:00 వరకు సెక్రెటరీ యేట్ కాలనీ, ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, చింత చెట్టు, తులధిరం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు అల్కాపూర్ రోడ్డు నెంబర్ 22 నుండి 30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

### మైలార్ దేవుపల్లిలో...

మైలర్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు ఎండీపల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మొగల్స్ కాలనీ, ఎండి పల్లి , ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీ, టాటా నగర్, బృందావన్ కాలనీ విద్యుత్తు ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు టాటా నగర్, బృందావన్ కాలనీ కొంత భాగం, ప్రగతి కాలనీ కొంత భాగం, బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వినాయక నగర్, అయేషా కాలనీ, అలీ నగర్, ఆహమ్మద్ నగర్, కింగ్స్ ఎవెన్యూ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

### నార్సింగి సెక్షన్‌లో...

నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇబ్రహీంబాద్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వాసవి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు వైయస్సార్ కాలనీ, భాషా కాలనీ, అలిజాపూర్, వెంకటేశ్వర కాలనీ పరిసర ప్రాంతాలు, మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన నార్సింగి, సజ్జన్ సింగ్ లేఅవుట్, క్యూబా మజీద్, నార్సింగ్ హైట్స్, వివేకానంద నగర్, రాందేవ్ గూడా, నేక్నాపూర్, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవివి కాలనీ, వన్ మోర్ నగర్, పైనీరు ఎస్టేట్ పరిసర ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు, అపర్ణ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు ప్రైవేట్ విల్లాస్, గోల్డ్ ఫిష్, నియో పోలీస్, మూవీ టవర్, బాలాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు మంచిరేవుల, బాలాజీ నగర్, గ్రీన్ ల్యాండ్స్, ఈ ఐపిఎల్ అపిల, మగధ విలేజ్, కోకాపేట్, లోటస్ హెరిజే, పైప్ లైన్ రోడ్డు, అక్షయపాత్ర, వెరిటెక్స్ పనాచే, గోల్డెన్ మైల్ రోడ్డు, నార్సింగి మార్కెట్ యాడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఒకటిన్నర వరకు నార్సింగి గ్రామం, ఓం కన్వెన్షన్, రాయల్ ఫంక్షన్ హాల్, డ్యూస్ విల్లాస్, బాబు ఖాన్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండు గంటల వరకు కోకగ పెట్, 250 యాడ్స్, బాబు ఖాన్ విల్లాస్, ఘర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సందీప్ రెడ్డి తెలిపారు.

విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# గుర్రంగడ్డ బ్రిడ్జిని పూర్తి చేస్తాం...

## - నూతన బోటును ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల,ఆగస్టు9(నమస్తే ఉదయం):**
తెలంగాణ ప్రభుత్వం సహకారంతో గుర్రంగడ్డ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం. ఇటిక్యాల మండలం బీచుపల్లి లోని కృష్ణానది ఒడ్డున కృష్ణమ్మ తల్లికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుర్రం గడ్డ ప్రజల కొరకు ఏర్పాటుచేసిన నూతన బోటు ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే నాయకులు ప్రజలతో కలిసి కాసేపు బోటులో ప్రయాణించారు. ఎమ్మెల్యే కు మాజీ సర్పంచ్, మత్స్యకారుల శాఖ అధికారాలు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గుర్రం గడ్డ గ్రామంలోని నివసిస్తున్న ప్రజలకు రాకపోకల కొరకు బోటు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు వివిధ రకాల పనుల పైన, వ్యవసాయ సంబంధించిన పరికరాలను ఎరువులను కొనడానికి గద్వాలకు రావడానికి వారి కోసం బోటును ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా వారికి కోసం బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసరాన్ని బట్టి బోటు ను ఉపయోగించుకోవాలి నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నది కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.



ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి ,పటేల్ ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయుడు, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ విజయ్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ సర్పంచ్ బాలకృష్ణ రెడ్డి, మత్స్యకారుల శాఖ జిల్లా అధికారాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నీలేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, గ్రామస్తులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే గిరిజన హక్కులు కాపాడుకుందాం..

## - తెలంగాణ గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్

**ఎల్ బి నగర్,ఆగస్టు9(నమస్తే ఉదయం):**
దేశవ్యాప్తంగా గిరిజన వీరులు చేసిన పోరాటాలని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం ఎల్బీనగర్ నియోజకవర్గం ఎస్ ఏ డాంగే భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జర్పుల శివనాయక్ (ప్రచండ) మాట్లాడుతూ... దేశంలో అనేక రాష్ట్రాల్లో గిరిజన ఉద్యమాలు జరిగాయని ఆంధ్రప్రదేశ్ లో అల్లూరి సీతారామరాజు ఆధ్వర్యంలో గిరిజనులు తిరుగుబాటు చేశారన్నారు. తెలంగాణలో కొమరం భీమ్ ఆధ్వర్యంలో జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో తిరుగుబాటు చేశారని బిర్సా ముండా నాయకత్వంలో మహా రాష్ట్రలో తిరుగుబాటు చేశారని కనుహు, సిద్దు ఆధ్వర్యంలో సంతాల్ గిరిజన తెగవారు వీరోచిత పోరాటం చేశారని, చారిత్రక నేపథ్యంలో ఏకలవ్యుడు, సంత్ సేవాలాల్ మహారాజ్, పృథ్వీరాజ్ చౌహాన్ లాంటి అనేకమంది మహనీయులు చేసిన ఉద్యమాలు జరిగిన తిరుగుబాట్లు గిరిజనులు స్ఫూర్తిగా తీసుకొని మరింత చైతన్యం పొంది ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని మహనీయులను కొనియాడుతూ గిరిజన సంస్కృతి,



గిరిజన హక్కులు పరిరక్షణ, గిరిజన చట్టాలు, గిరిజన అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కట్టుబడి ఉండే విధంగా పాలకవర్గాలపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా ముందుకు సాగాలని గిరిజనుల పోరాటాల ద్వారా మాత్రమే హక్కులు సాధించుకుంటామని అన్నారు... గిరిజన హక్కులు కాపాడాలని గిరిజన అభివృద్ధికి పాటుపడాలని 90 దేశాలు 1994లో ఐక్యరాజ్యసమితిలో చేసిన తీర్మానానికి సంతకాలు చేశాయని భారతదేశం కూడా సంతకం చేసిందని నాటినుండి నేటి వరకు ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు... గిరిజన తండాలు, గూడెం లలో ప్రజలను చైతన్య పరుస్తూ నిర్మాణాత్మకంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి భిక్షు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, అబ్దుల్లాపూర్ మెట్ మండల అధ్యక్ష కార్యదర్శులు మూడవత్ లోక్య నాయక్, లావుడియా శంకర్ నాయక్, జిల్లా నాయకులు పాండు నాయక్, సరి లాల్ నాయక్, కవిత భాయి, సునీత భాయి, పద్మబాయి, యాదమ్మ, పరశురాం, శీను నాయక్, శివ నాయక్, తిరుపతి నాయక్, రాజు నాయక్, రవి నాయక్, జంగయ్య, గణేష్ నాయక్, విజయ్ నాయక్, సూర్య నాయక్, లచ్చు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733